109)దేవగాంధారి

**************************************************************************************************************



**************************************************************************************************************

ప॥ అన్నియును దన ఆచార్యాధీనము । చెన్నుమీఱ హరిపాదసేవసేయు మనసా ॥

చ॥ దైవమూ గొంచము గాడు తానూ గొంచము గాడు । భావించికొలచేవారిపరిపాటి ।
చేవల బత్తిముదురు చేనిముదుగూ లేదు । వావిరి బోగెత్తెటివారివారినేరుపు ॥

చ॥ కాలము కడమలేదు కర్మము కడమలేదు । కేలి విశ్వాసముగలిగినపాటి ।
వ్రాలకి ముదిమీ లేదు వక్కాణ ముదిమీ లేదు । పోలించేటివిద్వాంసులబుద్ధిలోనినేరుపు ॥

చ॥ జ్ఞానానకు దప్పు లెదు జన్మానకు దప్పు లేదు । నానాటికి వివేకించి నడచేపాటి ।
పానిపట్టి శ్రీవేంకటపతి యింతకు మూలము । ఆనుక యీతని శరణనేవారినేరుపు ॥